క్లుప్తంగా

సంతోషిమాతకు యాలకుల అలంకరణ



అలంకరణలో అమ్మవారు

శ్రీకాకుళం కల్చరల్: పాతశ్రీకాకుళంలోని సంతోషిమాత దేవాలయంలో అమ్మవారికి ఆషాఢ పౌర్ణమి సందర్భంగా అర్చకులు మోదుకూరి కిరణ్‌శర్మ ఆధ్వర్యంలో విశేష కుంకుమ పూజలు నిర్వహించారు. వివిధ రకాల పుష్పాలు, పరిమళ సుగంధ ద్రవ్యాలు, యాలకుల దండ, వట్టివేలు దండలతో ప్రత్యేకంగా అలంకరించారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి రూ.లక్ష విరాళం



విరాళ నగదును ఈవోకు అందజేస్తున్న దాతలు

అరసవల్లి: అరసవల్లి సూర్యనారాయణ స్వామి ఆలయంలో అమలవుతున్న నిత్యాన్నదాన పథకానికి లావేరుకు చెందిన డి.లక్ష్మణరావు, ఆదిలక్ష్మి నాగమణి దంపతులు ఆదివారం రూ.లక్ష విరాళాన్ని అందజేశారు. ఈ మేరకు ఆలయ ఈవో ఎస్.చంద్రశేఖర్‌కు ఆలయ అనివెట్టి మండపంలో నగదు అందించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ రూ.లక్ష కు మించి విరాళాలిచ్చిన భక్తులకు పర్వదినాల్లో విశిష్ట దర్శనానికి డోనర్ పాస్‌లు ఇస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు ఇప్పిలి సాందీప్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు పోటీలు



పోటీల్లో పాల్గొన్న చిన్నారులు

శ్రీకాకుళం కల్చరల్: పాత శ్రీకాకుళంలో చిల్డ్రన్స్ లాఫింగ్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం చిన్నారులకు జోక్స్ పోటీలు నిర్వహించారు. 30 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనగా..సీహెచ్.పూజ, రేవంత్, సాత్విక, మనస్విని, యశస్విని విజేతలుగా నిలించారు. సంస్థ వ్యవస్థాపకుడు ఎల్.నందికేశ్వరరావు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో నిర్వాహకులు బీఎంఎస్ పట్నాయక్, ప్రసాద్, ఎల్.దీప్తి పాల్గొన్నారు.

పెద్దమందిరంలో సామూహిక సత్యవ్రతాలు



సత్యవ్రతాలు ఆచరిస్తున్న భక్తులు

శ్రీకాకుళం కల్చరల్: సత్యసాయి పెద్దమందిరంలో ఆదివారం గురుపౌర్ణమి సందర్భంగా సామూహిక సత్యవ్రతాలు నిర్వహించారు. మందిరం కన్వీనర్ మురళీకృష్ణ ఆధ్వర్యంలో ముందుగా మహన్యాస పూర్వక రుద్రాభిశాలు చేశారు. అనంతరం 108 కలశాలతో 208 మంది దంపతులతో సాయి సత్యనారాయణ వ్రతాలు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సూర రామచంద్రరావు, జిల్లా సేవాదళ్ కో–ఆర్డినేటర్, స్కిల్ డెవలప్‌మెంట్ కో–ఆర్డినేటర్, అంధవరపు సంతోష్, టీఎస్ఎన్ మూర్తి, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల పొలం బడి



వరి నాట్లువేస్తున్న విద్యార్థులు

శ్రీకాకుళం న్యూకాలనీ:పాత హౌసింగ్ బోర్డు కాలనీలోని ఆక్స్‌ఫర్డ్ పాఠశాల విద్యార్థులు పొలంబాట పట్టారు. పొన్నాడ సమీపంలోని పంట పొలాల్లో ఆదివారం వరి పంట నాట్లు వేశారు. వరి మొలకెత్తిన నాటి నుంచి పంట చేతికి అందే వరకు ఘట్టాలను రైతులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ అన్నెపు లావణ్యరాణి, ప్రిన్సిపల్ బి.కిరణకుమార్ పాల్గొన్నారు.

కౌలు రైతులకు గుర్తింపు

- సత్ఫలితాలు ఇస్తున్న గత ప్రభుత్వ చర్యలు
- అర్హులను గుర్తించి కార్డులు మంజూరు



రణస్థలంలో కౌలు రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ, రెవెన్యూ అధికారులు (ఫైల్)

రణస్థలం: గత వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయాలు సత్ఫలితాలు ఇస్తున్నాయి. కౌలు రైతులకు సాగు గుర్తింపు కార్డుల జారీ చేయడంపై సాగు హక్కుదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కౌలు రైతులకు సాగు గుర్తింపు కార్డులు జారీ చేసేందుకు రెవెన్యూ, వ్యవసాయ శాఖ సిబ్బంది గ్రామ సభలను నిర్వహించి అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నారు. ఖరీఫ్ ప్రారంభానికి ముందుగానే ఈ ప్రక్రియ ప్రారంభించి ఆగస్టు నెలఖారు వరకు కొనసాగిస్తున్నారు. పంట సాగుదారులను గుర్తించి అర్హులకు సాగు గుర్తింపు కార్డులను మంజూరు చేస్తున్నారు.

కౌలు రైతులకు మద్దతుగా నిలిచేలా..

కౌలు రైతులకు మద్దతుగా ఉండేందుకు గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏపీలో పంట సాగుదారుల చట్టం–2019 ప్రకారం భూ యాజమాని హక్కులకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా సాగు చేసే కౌలు రైతులకు పంట సాగుదారు కార్డు ఇవ్వాలని నిర్ణయించింది.

మండలాల వారీగా కార్డుల మంజూరు ఇలా..

మండలం	సాగుదారుల కార్డుల మంజూరు
రణస్థలం	141
లావేరు	188
జి.సిగడాం	97
ఎచ్చెర్ల	114
మొత్తం	540

సాగుదారు కార్డులిచ్చి వారికి ఆర్థిక చేయూత అందించడానికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పంట సాగుదారుల హక్కుల చట్టం అమలులోకి తెచ్చింది. ముఖ్యంగా ఎరువులు, విత్తనాల సరఫరాతో పాటు పండిన వ్యవసాయ ఉత్పత్తులను విక్రయించుకొనేందుకు ఈ కార్డులు ఎంతో ఉపయోగపడతాయి. అలాగే ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు పరిహారం మంజూరు చేసేందుకు దోహదం చేస్తుంది. ఎచ్చెర్ల నియోజకవర్గంలో 540 మంది కౌలు రైతులకు లబ్ధి చేకూరింది. ఇంకా నాలుగు మండలాల్లో కలిపి మరో 300 మంది పైచిలుకు కౌలు సాగుదారులకు సాగు గుర్తింపు ఇవ్వాల్సి ఉంది.

కార్డులు పొందడం ఇలా

సాగుదారు కార్డు భూ యజమానికి సాగు చేస్తున్న రైతుకు మధ్య ఒప్పందాన్ని సూచిస్తోంది. కార్డుపైన భూ యాజమాని, సాగుదారు, గ్రామ రెవెన్యూ అధికారి ముగ్గురు సంతకాలు ఉండాలి. పంట సాగుదారు కార్డు కాలపరిమితి 11 నెలలు మాత్రమే. తదుపరి సాగుదారు మళ్లీ కొత్తగా కార్డు పొందాల్సి ఉంటుంది. రైతు సేవా కేంద్రాన్ని సంప్రదించడం, తద్వారా వ్యవసాయ సహాయకులతో కలిసి కార్డుకు దరఖాస్తు చేసుకోవాలి. కార్డుల పంపిణీ ప్రక్రియ ఇప్పటికే 75 శాతం పూర్తయింది. మిగతా 25 శాతం ప్రోగ్రాస్‌లో ఉంది.

గ్రామాల్లో విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నాం

ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కౌలు గుర్తింపు కార్డుల జారీ ప్రక్రియ ప్రారంభించాం. రైతు సేవా కేంద్రాల్లో సిబ్బందికి సూచనలు జారీ చేశాం. కొత్తగా ఎవరైనా సాగుదారు కార్డుల కోసం దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి జారీ చేయాలని ఆదేశాలు జారీ చేశాం. భూ హక్కు యాజమానులకు ఎటువంటి భంగం వాటిల్లదు. జి.సిగడాం మండలంలో కార్డుల జారీ తక్కువగా ఉంది. అక్కడ రైతులకు అవగాహన కల్పిస్తున్నాం.

– వి.శ్రీనివాసరావు, వ్యవసాయశాఖ ఏడీఏ, రణస్థలం

చెరువులకు జలకళ



బొంతలకోడూరు చెరువులో చేరిన నీరు



ఎచ్చెర్లలో నీటితో కళకళలాడుతున్న చెరువు

ఎచ్చెర్ల క్యాంపస్: ఇప్పటి వరకూ సరైన వర్షాల్లేక చెరువులు అడుగంటాయి. దీంతో రైతులు సాగునీటి సమస్యలను ఎదుర్కొన్నారు. గత కొద్దిరోజులగా కురుస్తున్న వర్షాలతో చెరువుల్లో నీరు చేరింది. దీంతో చెరువులన్నీ జలకళను సంతరించుకున్నాయి. చెరువుల్లో నీరు చేరడంతో వరిసాగుకు ఉపయోగంగా ఉంటుందని రైతులు చెబుతున్నారు. అలాగే చెరువుల్లో చేరిన నీరు ఉపయో గ పడుతుందని రైతులు అంటున్నారు. వ్యవసాయ బావులు, బోరు బావుల్లో సైతం భూగర్భజలాలు పెరిగాయి. గొర్రెలు, మేకలు, పశువులు తాగేందుకు చెరువుల్లో నీరు చెరటంతో పెంపకందార్లు ఆనందిస్తున్నారు.

ఐదుగురు జూదరుల అరెస్టు

శ్రీకాకుళం క్రైమ్: నగరంలోని బొందిలీపురంలో ఐదుగురు పేకాటరాయుళ్లను అదుపులోకి తీసుకున్నట్లు రెండో పట్టణ ఎస్‌ఐ హరికృష్ణ తెలిపారు. వీరి వద్ద నుంచి రూ.12,500 నగదు స్వాదీనం చేసుకున్నట్లు చెప్పారు.

నీలమణిదుర్గకు పూజలు

పాతపట్నం: ఉత్తరాంధ్రుల ఆరాధ్యదైవం, పాతపట్నం గ్రామదేవత నీలమణిదుర్గ అమ్మవారి ఆలయానికి ఆదివారం భక్తులు పోటెత్తారు. గురు పూర్ణమి, అషాఢమాసం సందర్భంగా తెల్లవారు జామునుంచే స్థానికులతో పాటు ఒడిశా ప్రాంతానికి చెందిన భక్తులు అధిక సంఖ్యలో వచ్చి అమ్మవారికి కుంకుమ పూజలు, ప్రత్యేక పూజలు, ఘటాలతో మొక్కులు చెల్లించారు.

వైభవంగా గురుపౌర్ణమి వేడుకలు

గురుపౌర్ణమి వేడుకలు వైభవంగా జరిగాయి. షిరిడీసాయిబాబా మందిరాలు, ఆలయాలు ఆదివారం వేకువజాము నుంచే భక్తులతో కిటకిటలాడాయి. ప్రత్యేక పూజలు, అభిషేకాలు అనంతరం స్వామివారిని విశేషంగా అలంకరించారు. బాబా మందిరాల వద్ద మధ్యాహ్నం అన్న సమారాధన ఏర్పాటు చేశారు.

– సాక్షి నెట్‌వర్క్




ఎచ్చెర్ల క్యాంపస్: దేవీపీఠంలో శ్రీచక్రాలకు పూజలు చేస్తున్న భక్తులు



శ్రీకాకుళం కల్చరల్: నక్కవీధిలో షిరిడిసాయికి పూజలు



శ్రీకాకుళం కల్చరల్: విశాఖ-బీ కాలనీలో షిరిడీసాయికి పూజలు



శ్రీకాకుళం కల్చరల్: సాయిదర్బార్‌లో బాబాకు స్వర్ణకిరీట ధారణ



శ్రీకాకుళం కల్చరల్: సాయిగిరిలో షిరిడిసాయి



శ్రీకాకుళం కల్చరల్: చిం దత్తక్షేత్రంలో గురుపాదుక పూజ చేస్తున్న భక్తులు



శ్రీకాకుళం కల్చరల్: బొందిలీపురంలో కలశాలతో ఊరేగింపు నిర్వహిస్తున్న మహిళలు



శ్రీ సాయినగర్‌లో సాయిబాబాకు అలంకరణ చేస్తున్న ఆలయ ధర్మకర్త సనపల బాలకృష్ణ, తదితరులు



ఎచ్చెర్ల క్యాంపస్: కుంచాలకుర్మయ్యపేటలోని దేవీపీఠంలో రాజరాజేశ్వరి అమ్మవారికి పూజలు చేస్తున్న పీఠాధిపతి బాలభాస్కరశర్మ



శ్రీకాకుళం కల్చరల్: అరసవల్లిలో షిరిడిసాయికి పూలతో అభిషేకం



శ్రీకాకుళం కల్చరల్: దమ్మలవీధిలో బాబాకు పూజలు చేస్తున్న భక్తులు



ఎచ్చెర్ల క్యాంపస్:కేకే నాయుడుపేటలో దుర్గాదేవిని అలంకరించిన దృశ్యం



ఎచ్చెర్ల క్యాంపస్: ఫరీదుపేటలో శ్రీరంగనాథుని ప్రత్యేకంగా అలంకరించిన వేద పండితులు

గురువులకు సత్కారం



మణిపాత్రుని నాగేశ్వరరావును సత్కరిస్తున్న శిష్య బృందం



యోగా గురువులు రామారావు, నాగేశ్వరరావులను సత్కరిస్తున్న యోగ సాధకులు

శ్రీకాకుళం కల్చరల్: గురుపౌర్ణమి సందర్భంగా గురువులను శిష్యులు ఘనంగా సత్కరించారు. ఆదివారం అరసవల్లిలోని ఎంసీఏ సంగీత శిక్షణ అకాడమీలో గురువు ఎం.నాగేశ్వరరావు, ఘంటసాల గాయకులు నర్సింగరావు, ఆనం భాస్కరరావులను సన్మానించారు.

- యోగా గురువులు ఎం.వి.రామారావుకు, మావూరు నాగేశ్వరరావులకు సత్కారాలు జరిగాయి. విశాఖ బీ కాలనీలోని షిరిడిసాయి మందిరం, గుజరాతిపేటలోని నారాయణ తిరుమల, సత్యసాయి పెద్దమందిరంలో యోగా సాధకులు గురువులను సత్కరించారు. గాంధీపార్కులో ఉన్న యోగా పితామహులు బొల్లా ప్రగడ నరసింహారావు విగ్రహానికి యోగ సాధకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.
- బలగలోని బాలత్రిపుర కాలభైరవ పీఠం దేవాలయంలో పీఠం నిర్వాహకులు గణేష్ గురూజీని భక్తులంతా ఘనంగా సత్కరించారు.
- తమకు సంగీతం నేర్పుతున్న పెంకి నాగేశ్వరరావుకు శిష్యులు ఆదివారం సాయంత్రం ఘనంగా సత్కరించారు.
- గుజరాతిపేట రాజరాజేశ్వరీ మహాత్రిపురసుందరి పీఠంలో గురుపూర్ణిమ సందర్భంగా వేద దక్షిణామూర్తి ఆవరణార్చనలు జరిగాయి. అనంతరం పప్పు పతంజలి శాస్త్రికి గురు సత్కారం చేశారు. పీఠం నిర్వాహకులు పెంట రామచంద్రశేఖర శర్మ, వశిష్ఠ శర్మ పాల్గొన్నారు.
- కత్తెరవీధి రాజరాజేశ్వరీ సంగీత పీఠంలో సుసరాపు లక్ష్మీ గణపతి శర్మ దంపతులను శిష్యులు ఘనంగా సత్కరించారు.

శ్రీకాకుళం అర్బన్: శ్రీకాకుళం ఆర్ట్స్ కళాశాల ఆవరణలో స్టార్ వాకర్స్ క్లబ్ వ్యవస్థాపకులు, మాజీ గవర్నర్ గేదెల ఇందిరా ప్రసాద్, గేదెల వెంకటఅప్పలనాయుడులకు గురుపౌర్ణమి సందర్భంగా ఘనంగా సత్కరించారు. క్లబ్ ప్రతినిధులు పీజీ గుప్తా, ఎస్.జోగినాయుడు, డాక్టర్ ఎం.వాసుదేవాచారి తదితరులు పాల్గొన్నారు.



బలగలో గణేష్ గురూజీని పాలతో అభిషేకం చేస్తున్న శిష్యులు



సంగీత దర్శకులు పెంకి నాగేశ్వరరావును సత్కరిస్తున్న శిష్యులు



శ్రీకాకుళం అర్బన్: ఇందిరాప్రసాద్, వెంకటప్పలనాయుడులను సన్మానిస్తున్న స్టార్ వాకర్స్‌క్లబ్ ప్రతినిధులు



శ్రీకాకుళం న్యూకాలనీ: శ్రీసాయివిద్యామందిర్ స్కూల్ డైరెక్టర్ బి.లక్ష్మణరావును సత్కరిస్తున్న బీజేపీ నాయకులు



శ్రీకాకుళం న్యూకాలనీ: ఏపీహెచ్‌బీ కాలనీలో వేద పండితులు మేడూరి వెంకట నరసింగరావు దంపతులను సన్మానం చేస్తున్న దృశ్యం

జాబ్ మేళాలో 97 మంది ఎంపిక



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఈశ్వరరావు

రణస్థలం: పైడిభీమవరం పారిశ్రామికవాడలో ఫార్మా రంగంలో ప్రముఖ కంపెనీగా పేర్కొందిన డాక్టర్ రెడ్డీస్ పరిశ్రమలో ఉద్యోగం సాధించి చదువుకోవడం చక్కటి అవకాశమని ఎన్‌ఈఆర్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ వ్యవస్థాపక చైర్మన్, ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎస్.ఈశ్వరరావు అన్నారు. స్కూల్ ప్రాంగణంలో ఆదివారం జాబ్ మేళా నిర్వహించారు. 300 మంది హాజరవ్వగా.. 97 మందిని ఉద్యోగాలకు ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎంపికైన అభ్యర్థులకు డిగ్రీ ఉన్నత విద్యతో పాటు అప్రంటీస్ ట్రైనీ కాలంలో వసతి, భోజనం, ప్లాంట్‌కు రవాణ సౌకర్యంతో పాటు ఏడాదికి వేతనంగా రూ. 1.75 లక్షలు ఇస్తారని చెప్పారు. కార్యక్రమంలో డాక్టర్ రెడ్డీస్ పైడిభీమవరం యూనిట్ హెడ్ కేవీఎస్ఎన్ రాజు, హెచ్‌ఆర్‌లు లక్ష్మీదుర్గ, దీపక్, ఎన్ఈఆర్ స్కూల్ డైరెక్టర్ ఎన్.తేజ ఉన్నారు.

రాష్ట్రంలో రైతు వ్యతిరేక ప్రభుత్వం



మాట్లాడుతున్న నాయకులు

కొత్తూరు: రాష్టంలో రైతు వ్యతిరేక ప్రభుత్వం నడుస్తోందని జిల్లా వ్యవసాయ సలహా కమిటీ మాజీ సభ్యుడు లోతుగెడ్డ తిరుపతిరావు, పీఏసీఎస్ మాజీ చైర్మన్ చింతాడ సూర్యనారాయణ, ఎంపీపీ సవర సావిత్రి, మెజ్జాడ చక్రపాణి అన్నారు. కొత్తూరులో విలేకరులతో ఆదివారం మాట్లాడారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో రైతులకు అన్నివిధాలుగా మేలు జరిగిందన్నారు. ప్రస్తుతం ఉభాలు ప్రారంభమైనప్పటికీ రైతు సేవా కేంద్రాలు, ప్రైవేట్ డీలర్లకు ఇంతవరకు డీఏపీ ఎరువు సరఫరా చేయలేదన్నారు. దీంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అలాగే రైతు భరోసా మొత్తాన్ని కూడా రైతుల ఖాతాలో జమ చేయకపోవడం దారుణమన్నారు. కూటమి ప్రభుత్వం పెట్టుబడుదారులకు అనుకూలంగా వ్యవహరిస్తోందని తప్పితే రైతుల బాగోగులు చూడడం లేదని విమర్శించారు. ఇచిత ఇసుక అని చెప్పిన కూటమి నాయకులు డబ్బులు చెల్లిస్తేగాని ఇవ్వడం లేదన్నారు. పార్టీ నాయకులు కలమట రమేష్‌బాబు, చక్రపాణి, ధర్మారావు, రంజిత్, వనుము లక్ష్మీనారాయణ, నాగేశ్వరావు, రాడ రాజు, గండివలస ఆనందరావు, పంకజదాస్, ఎద్దు ప్రసాద్, శివాజీ, లింగం, రాజులు నాయుడు పాల్గొన్నారు.

సమాజంలో గురువు పాత్ర కీలకం

సారవకోట: సమాజంలో గురువు పాత్ర కీలకమని పార్వతీపురానికి చెందిన ఆధ్యాత్మిక వక్త కంచుమోజు రామ్మోహనరావు అన్నారు. గురుపౌర్ణమిని పురస్కరించుకుని కిన్నెరవాడ గ్రామంలోని పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయ ప్రాంగణంలో అర్చకులు కొరపాక సిద్ధయ్య స్వామి ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక సత్సంగాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పురాతన కాలం నుంచి సమాజాన్ని అభివృద్ధి చేయడంలో గురువు పాత్ర కీలకమని చెప్పారు. గురువులు బోధించే విషయాల వలన సమాజాభివృద్ధి జరుగుతోందన్నారు. హిందూ ధర్మంలో గురువుకు ఎంతో గౌరవం ఉందన్నారు. అనంతరం గురువులను సత్కరించి గౌరవించారు.

బీమా మొత్తం అందజేత

రణస్థలం: మండలంలోని కొవ్వాడ గ్రామాని కి చెందిన జనసేన పార్టీ కార్యకర్త మైలపల్లి పోతయ్య ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. దీంతో అతని కుటుంబానికి పార్టీ అండగా నిలిచింది. బీమా కింద ఐదు లక్షలు మంజూరు చేసింది. ఈ మొత్తానికి సంబంధించిన చెక్కును మంగళగిరిలో ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.నాగబాబు పోలయ్య కుటుంబ సభ్యులకు ఆదివారం అందజేశారు.